
రూపాయలకు
సుఖాన్నందించే
అందమయిన అమ్మాయిలను
అనుభవించడం కాదు
హత్యచేయడం
సరదా అతనికి!




# అందమైన హత్యలు

అక్టోబరు 30వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంటన్నర ప్రాంతంలో ఇంగ్లండ్ యార్క్‌షైరులోని వో నిర్మానుష్యమైన రోడ్డుతో 28 ఏళ్ళ విల్మా మెకిన్ అనే వో చక్కని చుక్క తన కుటుంబ పోషణార్థం చేపటిన వేశ్యావృత్తికి వో విటునికోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురుచూస్తూ నిలబడింది. ఒంటిగంటన్నర దాటాక ఆ దారిలో వంటరిగా పోతున్న వో పురుష పుంగవుణ్ణి చూసి పొంగిపోయి, సౌంజ్ఞచేసి పిలిచింది.

అతను దగ్గరగా వచ్చాడు.

బేరం కుదిరింది. అమ్మాయి దొరికిన ఆనందంతో అతనామెను, తనకావూట ఉపవాసం లేకుండా చేసిన అతన్నామె ఆవేశంగా ఒకర్నొకరు కౌగిలించుకున్నారు.

అంతే!

నవంబరు ఒకటవతేదీ పూరు చివరి పొలాల ప్రాంతంలో ఆ నలుగురు పిల్లల తల్లి శవం భయంకరంగా పడి వుండడం లీడ్సు పోలీసు చూసింది. శవం పొట్టంతా ఏదో పూచవంటి దానితో బొక్కలు పొడిచి వుంచి. తల ఏదో ఆయుధం పెట్టికొట్టి బద్దలు చేసివుంచి.

వేశ్యను యింత ఘోరంగా, దారుణంగా, అతిభయంకరంగా నట్టనడిరోడ్డులో చంపి పడేయాల్సిన అవసరమెవరికి కలిగిందో పోలీసులకు చిక్కలేదు.

నవంబరు 20వ తేదీన 26 ఏళ్ళ జాన్ హారిజన్ అనే వేశ్యా సుందరి శవాన్ని ప్రెస్టన్ పోలీసులు సడిరోడ్డు



మీద కనుగొన్నారు. శవం నగ్నంగా పడివుంది. పొట్టంతా తూట్లు. తల పగిలి వుంది స్తనాలు కోసేసి వున్నాయి.

పోలీసులు చకితులయ్యారు.
ఇంగ్లండు ఉలిక్కిపడింది
ఇరవై రోజులలో రెండు హత్యలు.

ఒకేమాదిరి హత్యలు. ఇద్దరూ వేశ్యలే! ధనంకోసం జరిగిన హత్యలుకావు. క్రోధంతో, పగతో, ప్రతీకారంతో చేసినట్టు భయంకరంగా, జుగుప్సాకరంగా వున్నాయి.

పోలీసులు రాత్రి పగలు చేసుకుని తిరుగనారంభించారు నగరంలో. రెండు నెలలు నిశ్శబ్దంగా గడిచాయి.

ఇది 1975లో జరిగింది.

* * *

1976 జనవరి వచ్చి వెళ్ళిపోతూ పోతూ వో సంఘటన తెచ్చి పెట్టి పోయింది.

ఆ రోజు 20వ తేదీ—

ప్రెస్టన్ పార్కు ప్రాంతంలో 32 ఏళ్ళ ఎమిలీ జాక్సన్ ఆశ అర్ధరాత్రి ఫలించింది. దూరంగా ఒంటరిగా వస్తున్న వో వ్యక్తి ఆమె పిలుపునందుకున్నాడు. బేరం ఖరారు చేసుకున్నాడు. చేతులు ఆమె నడుంచుట్టూ వేసి ఆమెను బలవంతంగా తనవైపు లాక్కుని కౌగిలించుకున్నాడు.

తెలతెలవారుతుండగా ఆమె శవాన్ని జనులు చూసి పోలీసులకు చూపారు. వీధిలో వో వారగా, రక్తపు మడుగులో వుంది నగ్నంగా వుంది. పొట్టనిండా గాయాలు, తల పగిలి వుంది. వొంటి మీద విప్పేసినబట్ట మళ్ళీ కప్పి వుంది.

మూడూ వొకేమాదిరి హత్యలు.

ముగ్గురూ వేశ్యలే!

పోలీసులకు సవాలు

పోలీసులెవళ్ళబుర్ర వాళ్ళు గోక్కున్నారు.

ఓ పిడాడి ఏ శబ్దమూలేదు.

* * *

1970 ఫిబ్రవరి నాలుగోతేదీ 28 ఏళ్ళ ఇరిన్ రిచ్చర్డ్‌సన్ అనే ఆమె దారినిపోతున్న వాడిని విటునిగా పిలిచి చావుకొనితెచ్చుకుంది. ఆమె శవాన్ని లీడ్స్ పోలీసు అదేమాదిరి కనుగొన్నది ఏప్రియల్ 24వ తేదీన 33 ఏళ్ళ పాట్రికా ఎకిన్సన్ తన యింట్లో. తన మంచం మీదే అతిభయంకరంగా చచ్చిపడుంది. ఆమె నోరు చెవులవరకూ చీల్చబడి వుంది. తలపగిలి ముద్దలా వుంది. మానభంగం జరిగాక హత్యజరిగింది. ఆమె ముగ్గురు పిల్లలూ శవంమీదపడి ఘోరుమన్నారు.

ఇంగ్లండంతా ఘోరుఘోరుమంది.

పోలీసుల వెన్నులో చలిపుట్టింది.

పెద్ద పోలీసులు చిన్న పోలీసులను హూంకరించారు అంతా రోడ్డున పడ్డారు

* *

ప్రెస్టోజియన్ జూన్ 26వ తేదీన. 28 ఏళ్ళ జీన్‌రాయిల్ అక్టోబరు 10వ తేదీన, 1978 జనవరి ఒకటవ తేదీన 21 ఏళ్ళ యూనిసి యుర్సన్....అంతా ఒకేమాదిరి చంపబడ్డారు. హంతకుడు కేవలం వేశ్యలనే ఎన్నుకుంటున్నాడు. స్క్రూడ్రయివరు వంటి ఆయుధంతో పొటలో బొక్కలు పొడుస్తున్నాడు. తల సుత్తి వంటి ఆయుధంతో పగల కొట్టున్నాడు కత్తివంటి ఆయుధంతో స్తనాలు కోస్తున్నాడు.

ఇంత భయంకరంగా ఎందుకు

వేశ్యలను చంపే అవసరం ఎవరికి వున్నది! రెండేళ్ళ రెండు నెలలలో ఎన మందుగురు వేశ్యలు దాదాపు ఒకే మాదిరిగా హత్య చేయబడ్డారు.

హంతకుడు పిచ్చివాడా!

లేక ఉన్మాదుడా!!

కామ పిశాచా!!!

పిక్కచచ్చినా పోలీసులకు ఒక్క చిన్న ఆధారంకూడా దొరకలేదంటే హంతకుడు పిచ్చివాడెలా అవుతాడు! హత్యలు, ఉపరికాండలూ ఏ తొందరా లేకుండా చాలా నెమ్మదిగా చేస్తున్నాడు.

అది జనవరి 31వ తేదీ రాత్రి 18 ఏళ్ళ వేశ్యామోహిని హెలెన్ రిక్టా హడ్డర్స్ ఫీల్ ప్రాంతంలో అదేమాదిరి చచ్చిపడుంది. హంతకుడామె స్తనాలను, మర్మాయవవాన్ని అతినేర్పుగా కోసితీసి వేశాడు.

పిబ్రవరి 26వ తేదీన రోడ్డుమీద చచ్చిపడున్న యెరామిల్ వర్ట్ పొట్టమీద కత్తితో "భయంకరుడు" అని చెక్కిన అక్షరాలు ఎండిన రక్తం చాటునుంచి భయంకరంగా కనిపించాయి.

రెండేళ్ళ నాలుగు నెలలలో పది అయ్యాయి.

ఇంగ్లండంతా భయంతో కరడు గట్టింది.

యార్క్‌షైర్ భయానక ప్రేతాత్మను పట్టడానికి పోలీసు రెట్టింపు బల గంతో రంగంలోకి మరోసారి దిగింది. అసిస్టెంటు చీఫ్ కానిస్టేబుల్ 57 ఏళ్ళ జార్జిఓల్డ్‌ఫీల్డ్ రెండొందల సాయుధ బలగంతో నగరాన్ని రాత్రి పగలు శోధింపనారంభించాడు. ఓ రోజు ఓల్డ్ ఫీల్డుకు వో ఉత్తరం వచ్చింది. పది హత్యలు చేసిన భయంకరుడు రాశాడా ఉత్తరం తననెవరూ పట్టలేరని అందులో విశదం చేశాడు. 1979 మార్చిలో మరో ఉత్తరం రాశాడు. తాను వేరే పనుల మీద నార్త్ ప్రావిన్స్‌కు వెళ్ళిన కారణాన్న "ఈ పని" ఆగిపోయినట్లూ, యీసారి లీడ్స్ టవునులో కాదనీ, ఆ వేసవి తాను భరించలేనందున బ్రెడ్ఫర్డ్ ఎన్నుకున్నట్టు ప్రకటించాడు. ఉత్త

## రేడియో పేరు



"ఆకాశవాణి మీరు కోరిన పాటల కార్యక్రమం.... కోరిన శ్రోతలు.... హైద్రాబాద్ నుండి ఆనంద్, శీను, కుమార్, కృష్ణ, రమ, సతీష్, సురేష్ విజయవాడనుండి రాము, రాజు, రఘు రవి...."

రేడియో వింటున్న రాజారావ్ "ఏమేవ్! మన అబ్బాయికి పేరు పెట్టాలని అన్నావు కదా! ఏ పేరు బాగుందో త్వరగావచ్చి విను" అంటూ భార్యను కేకేసాడు.

—తుమ్మలపల్లి శివప్రసాద్ (హైదరాబాద్)

రంలో ప్రచ్ఛేదకుడు జాక్ అని సంత కం చేశాడు.

వేలి ముద్రల నిపుణులూ, దస్తూరీ నిపుణులూ ఆ ఉత్తరాలమీద విరుచుకు పడ్డారు. మొదటివారికే ముద్రలూ చిక్క లేదు. రెండోవారు ఆ రెండు ఉత్తరాల దస్తూరీలూ ఒకరివేననీ దస్తూరీబట్టి చూస్తే మనిషి చాలా కర్కోటకుడైన దంలో సందేహంలేదని వెల్లడించారు.

ఏప్రియల్ 5వ తేదీన 19 ఏళ్ళ జోసఫైన్ విట్కర్ అనే ఆమె బలి అయింది. ఆమె హాలీఫాక్స్‌లో ఓ బిల్డింగు సొసైటీలో గుమాస్తాగా పని చేస్తోంది. వేశ్యా వృత్తిగా పోయినా, ఆర్థిక యిబ్బందులను తట్టుకోడాని కప్పు డప్పుడు అర్ధంపడేది.

అదే మాదిరి హత్య ... ... ధాలు

1979 జూన్ జార్జి ఓల్డ్‌ఫీల్డ్‌కు ఓ చిన్న పార్సిలు వచ్చింది. అది ఓ టేపు. తాను సెప్టెంబరు అక్టోబరు నెలలలోగా విశ్రయంగా చేతికి పని కల్పించు కుంటున్నట్టు వేరే పనులమీద యీపనిని కాస్త అశ్రద్ధ చేసినట్టూ ఆ టేపులో హంతకుడే మాట్లాడి టేపుచేసి పంపాడు. గొంతు బొంగురుగా, గరగరమని, భయంకరంగా, కర్కశంగా వుంది. ఇది సండర్లెండ్‌లోనే పోస్టు చేయబడింది.

జాక్ తను అన్నంతపని చేసి, మాట నిలబెట్టుకున్నాడు. 1979 సెప్టెంబరు రెండవ తేదీన బార్బ్రావిచ్ అనే యౌవన సుందరాంగిని తన పొట్టన బెట్టుకున్నాడు. ఆమె బ్రెడ్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో చదువుకుంటూంది. ఆమె శవం నగ్నంగా పడివుంది. తల పగిలి వుంది. పొటనిండా తూట్లు. రెండు స్థనాలూ, మర్మావయవమూ అతినేర్పుగా కోసి తీసివేయబడివున్నాయి.

ఇంగ్లండు ప్రభుత్వానికే నరాలు చిట్లిపోతున్నాయి. గత్యంతరంలేక యిహ ప్రయివేటు డిటెక్టివులను ప్రోత్సాహపరచి ఆ హంతక రాక్షసాధముణ్ణి పట్టినవారికి 1.9 కోట్ల రూపాయలు బహూకరిస్తామని ప్రకటించింది. నగరంలో చాలా చోట్ల పెద్దపెద్ద బోర్డులు పెట్టి వాటిమీద హెచ్చరికలు వ్రాసింది. తిన్నగా పోలీసుకు అందే విధంగా డైరెక్ట్‌లింక్ ద్వారా నడికొట్లమీద అనువుగా కొన్ని వందల ఫోనులు అమర్చి, అనుమానం వచ్చిన వారు పోలీసులకు ఆ ఫోనులద్వారా సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేసింది.

అతను పంపిన టేపును అన్ని రేడియో స్టేషనులద్వారా ప్రసారంచేసి అతని గొంతును మనోపాఠం చేసుకుని హెచ్చరికగా వుండమని ప్రజలను ప్రభుత్వం కోరింది. హోటళ్ళలోనూ, పబ్లిక్ స్థలాలలోనూ అతనిగొంతు, ఆ గొంతుతోపాటు పోలీసు హెచ్చరిక విని పించసాగింది. ఉత్తరాలు, టేపు సండర్లండ్‌లో పోస్టుచేయబడ్డాయని ఆధారాన్ని ననుమానించి పోలీసు బలగం సండర్లండ్, కాలిల్ టవునును వస్తు కాశితం పట్టాయి. ప్రయోజనం లేక పోయింది.

నార్త్ ఇంగ్లండంతా భయంతో బిగుసు కుపోయింది. తలిదండ్రులు తమ

ఆడపిల్లలను ఒంటరిగా బయటకు వెళ్ళనివ్వడం మానేశారు. వెళ్ళమనినా, పిల్లలొంటరిగా వెళ్ళడం అసలే మానుకున్నారు. ఉద్యోగాల షిఫ్టులు ముగిసి, రాత్రివేళ యిళ్ళకు తిరిగివచ్చే ఆడవారు గుంపులు గుంపులుగా చేరి ఏ టాక్సీలలోనో రానారంభించారు ఆడవారాత్మరక్షణార్థం జేబులలో కత్తులు, పిస్టళ్ళు పెట్టుకుని తిరగనారంభించారు. నొక్కితే కుయ్యోమని అరిచే యీలలు, నొక్కితే ఖంగుమనే చిన్నసైజు జేబులో పెట్టుకునే అలారాలూ తయారీ ప్రారంభమయి, అవి విరివిగా అమ్ముడుపోసాగాయి, "ఈలలు అలారాలూ జేబుసైజువి స్టాకులేదు" అని చాలా కొట్లముందు బోర్డులు వెలిశాయి తయారీ కంపెనీలు అమ్మకపు స్పీడునందుకోలేకపోయాయి.

విఖ్యాత సినిమా నిర్మాణసంస్థ మెట్రో గోల్డ్విన్ మేయరు యీ సంభవాలను మలచి చక్కని సినిమా తీయాలని సంబరపడ్డదిగానీ ప్రభుత్వం ఒప్పలేదని. యీ సినిమా ప్రజలలో ఇంకా సంచలనం లేవదీస్తుందనీ అనడంవల్ల నిరుత్సాహపడి వూరుకుంది.

పార్కులు, బీచ్‌లు వంటివన్నీ "ఆడపిల్ల గాలులు" లేక వెలవెలపోయాయి. వేశ్యలు తమవృత్తికి పొట్టేసుకు పోయినందుకు, విటులు తమకామవిలాసదాహం తీరే మార్గంగానీ, మార్గాంతరంగానీ లేనందుకు ఆజాక్‌ను శతవిధాల శపించారు. ప్రభుత్వం చేతకాని తనానికి అసహ్యించుకున్నారు. పోయగూరైనా వెళ్ళి తమ వ్యాపారం కొనసాగించుకోవాలనుకున్నారు కొందరు

ఇంత జరిగినా జాక్ కొత్త పిద్యువిలా విజృంభించాడు. 1980 నవంబరు 17 వ తేదీన 19 ఏళ్ళ జాక్విలిన్ హిల్ అనే పోవిద్యార్థిని శవాన్ని రోడ్డువారగా పోలీసు కనుగొన్నది. నెత్తిమీద కొట్టి స్పృహతప్పిన స్థితిలో హంతకుడామెను

---




## స్త్రీలకు కరువొచ్చిందోచ్!

ప్రస్తుతం మన దేశంలో పురుషులు - స్త్రీలకంటే దాదాపు రెండు శాతం ఎక్కువగా ఉన్నారు. అయితే రోజు రోజుకీ పురుషుల సంఖ్య తగ్గి - స్త్రీల సంఖ్య పెరుగుతోందట! ఇంకొన్ని సంవత్సరాలకు స్త్రీల జనాభాకంటే - పురుషుల జనాభా ఇంకొస్త పెరగవచ్చు. అప్పుడు పురుషులు పెళ్ళికోసం ఆడవారి వెంట పడాల్సి వస్తుంది. అంటే కొన్నాళ్ళకు వరకట్నం పోయి - కన్యాశుల్కం వస్తుందేమో? సో పెళ్ళికాని బ్రహ్మచారులూ.... త్వరగా పెళ్ళి చేసేసుకోండి.

—అక్బర్‌ఖాన్

---

అనుభవించి, తన కామదాహం తీర్చుకుని ఆనకామె పొట్టంతా తూట్లుపొడిచి చంపి, చచ్చాక తలసుత్తితో పగలేసినట్టు పోస్టుమార్టమ్ అభిప్రాయపడ్డది.

వార్తా పత్రికలు విజృంభించి జాక్‌కి పదమూడు మార్కులనీ, పోలీసుకు సున్నామార్కులనీ స్కోరు ప్రకటించినట్టు ప్రకటించాయి. రాత్రి క్లబ్బులు, వినోదాలు, విహారాలు మరింత సంభించిపోయాయి

జాక్ కొందర్ని చంపాక వారి స్తనాలను నోటితో కొరికేవాడట. తత్ఫలితంగా పోలీసులు అతని పనువరుసక్రమాన్ని గుర్తించి, అతనికి ముందు రెండు పళ్ళ మధ్యా కాస్త ఎడంవుంటుందనీ, అలాటి వాళ్ళని అనుమానించసాగారు. అతని రక్తం గ్రూపు కనిపెట్టి ఆరకం గ్రూపు రక్తంవున్నవారినీ అనుమానించసాగారు.

బిడ్డి ప్రభుత్వం గాజులేసుకోరాదా అని వ్యాపారం బొత్తిగా పడిపోయిన వేశ్యలు ప్రభుత్వాన్ని దుమ్మెత్తారు.

హఠాత్తుగా, 1981 జనవరి 3వ తేదీన శుక్రవారం రాత్రి భయంకర స్త్రీ ఛేదకుడు జాక్‌ని పట్టేసినట్టు పోలీసు వార్త ప్రసారం చేసింది. ఇంగ్లండు ఆశ్చర్యానందాలతో ఎగిరి గంతేసింది.

* * *

ఆ రాత్రి 9-8 రోవర్ కారొహటి షెఫీల్డ్ హెవ్‌లాక్ స్క్వేర్ రెడ్‌లైట్ ప్రాంతంలో ఊరు చివర వున్నది. పోలీసు సార్జంట్ రాబర్ట్ రింగ్, కానిస్టేబుల్ జాన్ తమ గస్తీ తిరుచి, డులో ఆ కారును చూసి అనుమానింగు కంప్యూటరు సహాయంతో ఆ కారు నంబరు ప్లేటు దొంగ ప్లేటని గ్రహించి "లోపలెవరు?' అని తలుపుమీదా, అద్దం మీదా బాదారు. అప్పుడు రాత్రి పదకొండున్నరయింది. కారులో 24 ఏళ్ళ వేశ్యా సుందరి 'ఒలీవియా రివర్స్' అనే ఆమె నగ్నంగా తన విటుడు 'సట్‌క్లిఫ్' అనే ట్రక్కు డ్రైవరుతో కామక్రీడలో వుంది. అతనూ పరిపూర్ణ, సంపూర్ణ నగ్నంగా వున్నాడు. మనిషి సన్నంగా, బలంగా వున్నాడు. గడ్డం మాసివుంది. గొంతు గరగరలాడుతోంది. పోలీసులిద్దరూ కారంతా వెతికారు. చేతికందిన అతని కోటు జేబులు వెతికి, ఎగిరి గంతేశారు. కోటు జేబులో ఓ చిన్న కత్తి, ఓ సుత్తి, స్క్రూ డ్రయివరు వున్నాయి. అంతే! వెంటనే అతనిమీద విరుచుకుపడి, రెక్కలు విరిచి, కట్టిపడేశారు.

* * *

డేవ్స్‌బరి కోర్టు ఆవరణంతా మనుష్య ప్రవాహంగా మారిపోయింది. అత్యధిక పోలీసు కాపలాతో, మాసిన గడ్డంతో జాక్‌ను కోర్టుకు తెచ్చేసరికి, "ఆ లంజా కొడుకుని వురితీయండి. లమ్డీకొడుకును ఖండ ఖండాలుగా నరికి కాకులకు వెయ్యండి" అని కోర్టు భవనమే ఊగిన లాడేలా అరిచారు జనం కోపోద్రేకాలతో.

ఇంగ్లండు 'హమ్మయ్య' అని గుండెలో పడ్డ రాయి నోట్లోకి వచ్చినట్టు ఆనందించింది జాక్‌ని పట్టుకున్న పోలీసు జబ్బలు చరుచుకుని మీసాలు

మెలేసుకుంది. వేశ్యలు తమ వృత్తిలోకి. విటులు తమ వినోదాలలోకి రెట్టింపు ఉత్సాహంతో దిగారు. పార్కులు, బీచ్‌లు ఆడపిల్లలతో కళకళలాడనారంభించాయి. పిల్లగాలులు స్థిమితపడ్డాయి

* * *

ఇంగ్లండు పోలీసుశాఖ యీ అయిదేళ్ళలో ఏడున్నరకోట్ల రూపాయలు ఖర్చుచేసింది మూడు లక్షలమంది మగవారిని, మగవారిలా వున్న ఆడవారినీ పట్టుకుని పరీక్ష చేసివదిలింది. అంతేగాక, చిల్లర ప్రయిజుల రూపంలో ఎనిమిది లక్షలు ఖర్చుచేసింది. ఇంగ్లండు నేర పరిశోధక చరిత్రలోనే ఈ ఖర్చు అతి పెదది, అపురూపమైనదీకూడ.

* * *

స్త్రీ ఛేదకుడు, భయంకర నరరూప రాక్షసుడు జాక్ యింతకూ ఆ పట్టుబడ్డవాడేనా! ఎర్ర చీర కట్టుకున్నదేనా భార్య అన్న సామెతగా అతనివద్ద సుత్తీ, కత్తీ, స్క్రూ డ్రయివరూ వున్నందువల్ల అతనే అనేసి నిర్ధారణ చేసేశారా!!

ఏమో!!!

అదే మాదిరి పద్ధానుగో హత్య జరక్కపోతే నమ్మవచ్చు తన బదులెవర్నో పోలీసులుపట్టేశారని, యిహ తనకే ఆపదాలేదని అసలు హంతకుడు యిహ హత్యలు చేయడంమానేసి బుద్ధుడైపోతే!

బాబోయ్!!

తలుచుకుంటేనో వొళ్ళు ఝల్లు మంటుంది. విన్నారో చలిపుడ్తుంది.

ఇంగ్లండీ విషయం యిహ ఆలోచించే శక్తిలోనే లేదు జాక్ అనుకున్న వాడిని చటానికి వప్పజెప్పిన పోలీసూ అంతే!! ✻

---

## కాబరే డాన్స్ చూడని కాబరే డాన్సర్



తెలుగు సినీ సీమలో 'జయమాలిని' దివ్య బ్రహ్మాండంగా సాగుతోంది, వింత ఏవిటంటే.... ప్రేక్షక లోకాన్ని పిచ్చెక్కించే వందల సినిమాల్లో కేబరే డాన్సులు చేసిన జయమాలిని ఇంతవరకూ ఒక్క కేబరే డాన్స్ కూడా చూడలేదట. 'ఇది అబద్ధం కాదండోయ్ నిజమే' అని అంటుంది కజిన్ వరసయిన కుచలకుమారి

పి.ఎస్. రావు

---